విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మద్యం సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కి : యార్లగడ్డ వెంకట్రావు

విశాలాంధ్ర. గన్నవరం : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం విక్రయిస్తున్న నాసిరకం మద్యం తాగి 35లక్షలమంది అనారోగ్యం పాలుకాగా, మరో 30వేలమంది ప్రాణాలు కోల్పోయారని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు శుక్రవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాల్లో విక్రయిస్తున్న మద్యంలో హానికారక పదార్థాలు ఉంటున్నాయని యార్లగడ్డ ఆందోళన వ్యక్తం చేశారు. ఈమద్యం తాగిన అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మద్యం విక్రయాల ద్వారా వస్తున్న కోట్లాది రూపాయలు సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కి తరలిపోతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రజలపై 57 వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై వేసినా రాష్ట్రంలో కరెంటు కోతలు తప్పడం లేదన్నారు. రూ.2.2లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు సీఎం తన బినామీలకు ఇచ్చారని ఆరోపించారు. ఇసుక దోపిడి ద్వారా వేల కోట్ల రూపాయలు దోచు కుంటున్నారని, ఉచిత ఇసుకను రద్దు చేయటం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల ఉపాధి కోల్పోయారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.1.14లక్షల కోట్ల రూపాయలు దారి మళ్ళించారని, 120 సంక్షేమ పథకాలు రద్దు చేసారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10

శాతం రిజర్వేషన్ కోత కోసి,వారికి దక్కాల్సిన 16,800 రాజ్యాంగబద్ధ పదవులను దూరం చేశారని వివరించారు. ఐదు శాతం కాపుల రిజర్వేషన్ రద్దుచేయటంతోపాటు పేద మధ్యతరగతి విద్యార్థులకు విదేశీ విద్య ను దూరంచేశారని వెంకట్రావ్ పేర్కొన్నారు. రంజాన్ తోఫా వంటి పండుగ కానుకలను పేదలకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం. చేశారు 2.30లక్షల ఉద్యోగాలు భర్తీని మర్చిపోయారని విమర్శించారు. రైతులకు సక్రమంగా సాగునీరు అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పాలకుల అక్రమాలను ప్రశ్నించిన మీడియా, పౌరులపై అక్రమ కేసులు పెట్టి జైలుపాలు చేస్తున్నారన్నారు.

చెప్పిందే వంద సార్లు చెప్పి నమ్మించడమే జగన్ నైజం

మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్



విశాలాంధ్ర అవనిగడ్డ : అబద్దాలను సైతం వందసార్లు చెప్పి ఇదే నిజం అని నమ్మించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నైజం అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీని దెబ్బ కొట్టాలనే దురుద్దేశ్యంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై వరుసగా అక్రమ కేసులు బనాయించి చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించాలనే ప్రయత్నాలు చేస్తున్నారని తాము ప్రభుత్వం చేసినంత గొప్ప ఎప్పుడు జరగనట్లుగా ప్రచార కార్యక్రమాలకు ఆదేశించి ప్రజలను మభ్యపెట్టే పనుల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారన్నారు. నాశిరకం మద్యం పోసి 35 లక్షల మంది రోగాల భారిన పడేశారని 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, 57 వేల కోట్ల విద్యుత్ చార్జీలు భారం మోపి కరెంట్ కోతలు విధిస్తున్నారన్నారు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాధుడుతో 52 నెలల పాలనలో ప్రతి కుటుంబంపై అదనపు భారం మోపారన్నారు. మద్యం కమీషన్ ఒక లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసిందని మండలి ఆరోపించారు. డ్రక్స్, గంజాయితో నేటి యువత నిర్వీర్యామం అవుతుందని, ఉచిత ఇసుక విధానం రద్దు చేసి 4 రెట్లు ఇసుక రెట్టు పెంచి భవన నిర్మాణ రంగాన్ని కుప్ప కూల్చి ప్రభుత్వ చర్యలతో 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. నవరత్నాల పేరుతో నవమోసోలు చేస్తున్నారని అమ్మవడికి 13000 ఇచ్చి నారబుడ్డిలో 70 వేలు కొట్టేస్తున్నారని, డ్రైవర్‌కు 10 వేలు ఇచ్చి పెట్రోల్ ట్యాక్స్‌ల పేరుతో జరినామాతో లక్ష కొట్టేస్తున్నారని మండిపడ్డారు. ఎస్.సి, ఎస్.టి బి.సి మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు 1,14,000 కోట్లు దారి మళ్ళించి మోసం చేశారని అన్నక్యాంటిన్ పసుపు, కుంకుమ, రంజాన్ తోఫా పండుగ కానుకలు వంటివి 120 సంక్షేమ పథకాలు జగన్‌మోహన్‌రెడ్డి రద్దుచేయడంతో పాటు విదేశీ విద్యను నిర్వీర్యామం చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 10 రిజర్వేషన్ కోత కోసి 16,800 రాజ్యాంగ బద్ధ పధవులు దూరం చేయడం, 5 శాతం కాపు రిజర్వేషన్ లు రద్దు చేసి వారిని మోసం చేశారని, జి.ఓ నెం3ని రక్షించకుండా ఎస్.టి లకు ద్రోహం చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబం 3.5 లక్షల కోట్లు గంజాయి, ఎర్రచందనం, డ్రగ్స్, సాండ్, వైన్, దోపిడీ చేసి జగన్ మోహన్‌రెడ్డి కుటుంబం కొల్లగొట్టిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించిన పౌరులు, మీడియా, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలు, హత్యలు నిత్యకృత్యం అయ్యాయని రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ టెరరిస్ట్ పాలన చేస్తున్నారని మండలి మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శ చేశారు. వై.ఎ.పి నీడ్స్ జగన్ కాదని, ఎ.పి హేట్స్ జగన్ అని తెలుసుకునే రోజులు ప్రజలకు దగ్గరలోనే ఉన్నాయని బుద్ధప్రసాద్ తెలిపారు.

త్వరలో జిల్లాకు ఓటర్ల జాబితా పరిశీలకులు : కలెక్టర్

విశాలాంధ్ర, మచిలీపట్నం : ఫోటో ఓటర్ల జాబితా పరిశీలకులు త్వరలో జిల్లాకు రానున్న దృష్ట్యా సంబంధిత రికార్డులు సిద్ధంగా ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, ఎన్నికల అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా పరిశీలన, సవరణ, భూముల రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో ఓటర్ల జాబితా పరిశీలన కోసం సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా భారత ఎన్నికల సంఘం నియమించిందన్నారు. వారు త్వరలో జిల్లాకు రానున్నారన్నారు. జిల్లాలోని ఈఆర్వోలు ఏఈఆర్వోలు బూత్ స్థాయి అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి ఫోటో ఓటర్ల జాబితాకు సంబంధించి, ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి కొత్తగా ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గత ఏడాదిగా భూ రికార్డులు, భూ సర్వేలలో చాలా మార్పులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గత రెండు నెలలుగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిల్లో జరుగుతోందన్నారు. ఇందుకోసం సచివా లయ సిబ్బంది అందరికీ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో 20 సంవత్సరాలుగా 22 (ఏ)లో ఉన్న భూములను ఆ పరిధి నుండి తొలగించి ఉత్తర్వులు జారీ చేయడం జరుగు తుందన్నారు. ఆ ప్రకారం జిల్లాలో 600కు పైన లబ్ధిదారులకు సంబంధించి 33 గ్రామాల్లో 637 ఎకరాల భూమిని 22 ఏ పరిధి నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సబ్ రిజిస్ట్రార్లు అందరూ ఈ విషయం పైన అవగాహన కలిగి ఉండాలని, భూహక్కుదారుడు ఎవరైనా సరే రిజిస్ట్రేషన్ కోసం వచ్చినపుడు వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, అభ్యంతరాలు చెప్పకుండా ప్రభుత్వ విధానం ప్రకారం సావధానంగా రిజిస్ట్రేషన్లు జరపాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్ ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, పాల్గొన్నారు.

పులిగడ్డలో వైసీపీ జెండాను దహనం చేసిన దుండగలు

విశాలాంధ్ర అవనిగడ్డ : పులిగడ్డ సివారు పాతకోటలో గుర్తు తెలియని వ్యక్తులు వైయస్ఆర్‌సిపి జెండాను తగులబెట్టి వైయస్ఆర్‌సిపి జెండా పైపుకు జనసేన జెండా కట్టారు. అర్ధరాత్రి తరువాత జరిగిన ఈ ఘటనతో ఈ ప్రాంతం అంతా తీవ్ర ఉద్రికతకు దారి తీసింది. శుక్రవారం ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్‌బాబు ఘటనా స్థలాన్ని పరిశీలించి తీవ్రంగానే ఖండించారు. వివరాల్లోనికి వెళ్తే మండల పరిధిలోని పులిగడ్డ సివారు పాతకోటలో వైయస్ఆర్‌సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి పార్టీ జెండాలు కట్టి టిడిపి, వైయస్ఆర్‌సిపి మానిఫెస్టోలు చదివి ప్రజాభిప్రాయ సేకరణ చేసి రాత్రికి రెసిడెన్షియల్ స్కూల్ సమీపంలో ఉన్న చర్చిలో బస చేశారు. తెల్లవారిన తరువాత లేచి చూసేసరికి వైయస్ఆర్‌సిపి జెండా పైపుకి చిలకలపూడి పాపారావు బొమ్మ ఉన్న జనసేన జెండా ఉండటం చూసి నాయకులు కంగు తిన్నారు. దగ్గరలోని పిచ్చి చెట్లమధ్య వైయస్ఆర్‌సిపి జెండా తగులబెట్టి ఉండడాన్ని గమనించిన తీవ్ర కోపాద్రికులు అయ్యారు.

వారోత్సవాల నిర్వహణకు సిద్ధమైన శాఖ గ్రంథాలయాలు

విశాలాంధ్ర, కూచిపూడి : ఈనెల 14 నుంచి 20వ తారీకు వరకు కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ఆయా గ్రంథాలయ పాలకులు గ్రంథాలయాలను సిద్ధం చేస్తున్నారు. తొలిరోజైన 14న భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి ఉత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న మహా మహులు గురించి,17,18 తారీకులలో విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు,19న మహిళా దినోత్సవ వేడుకలు, 20న ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగానే మొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి తూములూరి కృష్ణకుమారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వకృత్వ, చిత్రలేఖనం, వ్యాసరచన, ఆటల పోటీలు తదితర కార్య క్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఇదేవిధంగా మండలంలోని పెడసనగల్లు, పెదముత్తేవి, కోసూరు, కాజ గ్రంథాలయాలలో కూడా ఈ వేడుకలు నిర్వహిస్తారు.

13 మందికి బాణాసంచా విక్రయాలకు లైసెన్స్

విశాలాంధ్ర, కూచిపూడి : ఈనెల 11,12 తారీకులలో నిర్వహించుకునే దీపావళి పండుగ వేడుకలకు బాణాసంచా విక్రయాలకు మొవ్వ మండలంలో 13 మంది లైసెన్స్ కోసం దరఖాస్తులు దాఖలుచేసుకొనగా అనుమతులుఅందజేశామని మండల తహసిల్దార్.సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ శుక్రవారం వివరించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నిర్దేశించిన స్థలాలలో మాత్రమే విక్రయాలు జరుపుతారని వివరిస్తూ ఆ స్థలాలను అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, సర్వే శాఖ అధికారులతో కలిసి పరిశీలించినట్లు వెల్లడించారు. పెదపూడిలో ఐదు దుకాణాలకు,మొవ్వ, కోసూరులలో రెండేసి చొప్పున, నిడుమోలులో మూడు, కాజలో ఒక దుకాణం ఏర్పాటుచేసి విక్రయాలు నిర్వహిస్తారని తెలిపారు.

సాగర మిత్ర ఉద్యోగాలకు దరఖాస్తులు

విశాలాంధ్ర, మచిలీపట్నం : మత్స్యశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా జిల్లా నందు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం (పిఎంఎంఎస్ వై) క్రింద తాత్కాలిక ప్రాతిపదికన కాంట్రాక్టు పద్ధతిపై మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా కృష్ణా జిల్లాలో గల ఫిష్ లాండింగ్ సెంటర్స్ అయిన ఏటిపొగ, చిన్న గొల్లపాలెం, ఏటిమొగ, సొర్లగొంది, ఎదురు మొండి, జింకపాలెం, ఈలచెట్లదిబ్బ, పల్లెతుమ్మలపాలెంలలో 8 (ఎనిమిది) మంది "సాగరమిత్ర"ల నియామకం కొరకు బిఎఫ్ఎస్‌సి, బీఎస్సీ (ఫిషరీస్/మెరైన్ బయాలజీ/ జువాలజీ) డిగ్రీ విద్యార్హత కలిగిన అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము నెలకు మొత్తం రూ.15 వేలు మాత్రం. నియామకంలో స్థానిక తీరప్రాంత గ్రామ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. నిర్ణీత దరఖాస్తు ఫారం వివరములకు హెచ్టిటి టి పి ఎస్:// కృష్ణ. ఏపీ. జి ఓ వి. ఇన్ వెబ్సైట్ చూడగలరు. దరఖాస్తుల స్వయంగానే రిజిస్టర్ పోస్ట్ ద్వారా గాని చివరి తేది: ఈనెల 22 సాయంత్రం 5.00 గంటల వరకు మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు, మచిలీపట్నం, కృష్ణా జిల్లా వారి కార్యాలయం పని వేళల్లో స్వీకరించబడును. తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అధికార ప్రతినిధికి సన్మానం

విశాలాంధ్ర అవనిగడ్డ : జనసేన పార్టీ అధికార ప్రతినిధిని మండల పార్టీ జనసేన అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఘనంగా సన్మానించారు. శుక్రవారం నియోజకవర్గంలో ప్రవేటు కార్యక్రమంలో పాల్గోనేందుకు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి హై కోర్టు ఎడ్వకేట్ కన్నా వెంకట రజనీ కుమారి విచ్చేయగా గుడివాక శేషుబాబు దుసాలువా, పూల బొకెతో ఘనంగా సత్కరించారు.

దుర్మార్గపు ఆలోచనలు మా దరికి చేరవు

విశాలాంధ్ర అవనిగడ్డ : గత 15 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని పార్టీ, కులమాతలకు అతీతంగా సేవ చేయడమే తెలుసు కానీ కుట్రలు, కుతంత్రాలు, దుర్మార్గపు ఆలోచనలు చేయడం మాకు చేతకాదని రాష్ట్ర సర్పంచ్ సంఘ అధ్యక్షులు, బిసి నాయకులు చిలకలపూడి పాపారావు అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పులిగడ్డలో వైయస్ఆర్‌సిపి జెండా స్థానంలో జనసేన జెండా కట్టారని ఎవరో చెబితే తెలుసుకుని వెళ్ళి చూసానని జెండాలు మార్చి కట్టడం తగలబెట్టడం దుర్మార్గమైన పిరికి పందెల చర్య అని ఆయన అన్నారు. ఈ విషయంపై నిజనిజాలు నిగ్గు తేల్చాలని ఇప్పటికే పోలీసు వారికి తెలియచెప్పడం జరిగిందని ఈ సంఘటనపై కేసు కూడా నమోదు చేసేందుకు సిద్ధం అయ్యారన్నారు. రత్నగోపాల్, అంద్రాజు శ్రీనివాస్, చిలకలపూడి నారాయణరావు, అవనిగడ్డ వెంకటేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

14న ఉమ్మడి కృష్ణా జిల్లాల
బాల బాలికల ఖో-ఖో జట్ల ఎంపిక

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల 14వ తేదిన గన్నవరంలోని జిల్లాపరిషత్ గర్ల్స్ హైస్కూల్‌లో ఉదయం 9.00 గం॥లకు ఉమ్మడి కృష్ణా జిల్లాల అండర్ 14 బాల బాలికల ఖో-ఖో జట్ల ఎంపిక నిర్వహిస్తునట్లు ఖో-ఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షా, కార్యదర్శులు మడక ప్రసాద్, మద్దినేని సత్యప్రసాద్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14న జరిగే ఎంపికకు వచ్చు క్రీడాకారులు జనవరి 1- 2010 తర్వాత జన్మించిన వారై ఉండలన్నారు. ఎత్తు సెంటీమీటర్లలో, బరువు కేజీలలో, 14 వయస్సు మొత్తం కలిపి 215 పాయింట్లు మించరాదన్నారు. క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రమును తప్పక తీసుకురావలని తెలిపారు మరిన్ని వివరముల కొరకు 9848245468ను సంప్రదించలని తెలిపారు.

కౌతవరానికి మంచి రోజులు వస్తాయి

- టీడీపీ నాయకుడు వెనిగండ్ల



విశాలాంధ్ర - గుడివాడ : గుడ్లవల్లేరు మండలంలోని కౌతవరం ఉన్న సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానాని టిడిపి నాయకుల వెనిగండ్ల రాము అన్నారు.శుక్రవారం టిడిపి నాయకులతో కలసి వెనిగండ్ల రాము కౌవతవరంలోని సమస్యలు తెలుసుకున్నారు. రానున్న రోజులలో టిడిపి అధికారంలోకి వస్తుందని, ప్రజల సమస్యలు పరిష్కరానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్లమూడి దేశపతి, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యంచౌదరి, బొల్లా అంకబాబు, బొల్లా తాతారావు, చిట్టిబొమ్మ రాజు, మద్దాల జోజిబాబు, కంచర్ల ప్రకాష్(పాము), మద్దాల మంగాలు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దరఖాస్తు చేయాలన్నా ఇబ్బందులేనా!

విశాలాంధ్ర మచిలీపట్నం : మచిలీపట్నంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిరుద్యోగ యువత దరఖాస్తులు పెట్టుకునే క్రమంలో అధికారులు నిర్లక్ష్యం వల్ల అభ్యర్థులు అనేక ఇక్కట్లు గురవుతున్న సంఘటన శుక్రవారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చోటుచేసుకుంది. వైద్య విభాగాల్లో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని జిల్లా సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగినది. మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి ప్రభుత్వ వైద్య కళాశాల, సర్వజన ప్రభుత్వాస్పత్రి, నర్సింగ్ కళాశాలల్లోని ఖాళీలను కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ కి దరఖాస్తులు అర్హత ఉన్న అభ్యర్థులు చేసుకోవాలని ప్రకటన చేయడంతో నిరుద్యోగులు ఆశతో ఉదయం 9 గంటల నుండి సర్వజన ఆసుపత్రికి చేరుకోవడం జరిగినది. తీరా చూస్తే ఆ ప్రాంతంలో దరఖాస్తు తీసుకునే నాధుడే లేక అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. కనీసం సదుపాయాలు కూడా లేకపోవడం దరఖాస్తుదారుల ఇబ్బందులు వర్ణతేతమని అభ్యర్థుల వారి మాటల్లోనే అర్థమైంది. అర్హులు ఈ నెల 5వ తేదీ నుంచి 11 తేదీ లోపు దరఖాస్తులను వైద్య కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. కానీ అందుకు భిన్నంగా ఎక్కడ దరఖాస్తు చేయాలో కూడా వివరణతో కూడిన ఒక్క కౌంటర్ కూడా లేకపోవడం అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తుందని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. దరఖాస్తు తీసుకునే ప్రాంతంలో కనీసం త్రాగునీరు సౌకర్యం లేదు దరఖాస్తులను స్వీకరించేందుకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అని నోటిఫికేషన్లో ఇచ్చిన శుక్రవారం ఉదయం 10:30 వరకు ఎటువంటి సిబ్బంది దరఖాస్తులను స్వీకరించేందుకు రాలేదు మరల తిరిగి దరఖాస్తులు స్వీకరించేందుకు సాయంత్రం ఐదు గంటలకి సమయాభావం పూర్తయిపోతే దరఖాస్తు ఏ విధంగా అందజేయాలో తెలియక అభ్యర్థులు ఆందోళనలో ఉండడం విశేషం దీనివల్ల కృష్ణాజిల్లా పరిసర జిల్లాల నలుమూలల నుండి వచ్చిన నిరుద్యోగులు దరఖాస్తులను స్వీకరించే వాళ్ళు లేక తిరిగి వెళ్ళిపోతున్నారు. కనుక దరఖాస్తులను స్వీకరించే కౌంటర్లను వివరాలను తెలియజేసే బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని కనీస వసతులు అయిన మహిళలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని దరఖాస్తులను స్వీకరించే సమయాలను పెంపుదల చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, మోదుమూడి నాగరాజు లు అధికారులను కోరదామన్నా వివరించేందుకు అధికారులు అందుబాటులో లేకపోవడం కోసమేరుపు అన్నారు. కనుక ప్రత్యేకంగా కౌంటర్ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

కనుమూరు గ్రామంలో పల్లెకు పోదాం

విశాలాంధ్ర. గంపలగూడెం : గంపలగూడెం మండలం కనుమూరు గ్రామంలో శుక్రవారం పల్లెకుపోదాం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ. రక్షణ నిధి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చావా. వెంకటేశ్వరరావు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చెరుకు .నరసారెడ్డి ,గృహ సారథులు, వాలంటీర్లు, పార్టీ నాయకులతో కలిసి స్థానికంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతారాయం

- విద్యుత్ ఇఇ రామకృష్ణ

విశాలాంధ్ర - గుడివాడ : నేడు పట్టణంలో విద్యుత్ లైను మరమ్మత్తుల నిమిత్తం శనివారం పట్టణంలో ఉదయం 8గం॥ల నుండి మధ్యాహ్నం 1గం॥ వరకు విద్యుతు సరాఫరా నిలిపివేస్తునట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర - చల్లపల్లి : రాజ్యాంగ హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సీపీఎం రాష్ట్ర నాయకులు ఏవి.నాగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం చల్లపల్లిలో సీపీఎం ప్రజా రక్షణ బస్సు యాత్ర, ర్యాలీ, బహిరంగ సభ జరిగాయి. స్థానిక ఏటీఎం సెంటరులో జరిగిన సభలో ముఖ్యవక్తగా పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ, హక్కుల కోసం నిలబడి మాట్లాడితే నిర్బంధాలు ప్రయోగిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాలు చెప్పే అభివృద్ధి కొంతమంది అభివృద్ధి మాత్రమే అనీ, ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందితేనే నిజమైన అభివృద్ధి అనీ.. ఈ విషయాలు తెలియచేసేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో ప్రజారక్షణ బస్సు యాత్రలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తోందనీ, ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నా నోరు మెదపలేని స్థితిలో రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలున్నాయని విమర్శించారు. ఎక్కువమంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేదనీ, రాష్ట్రానికి రావాల్సిన హక్కులపై నిలదీయటంలేదని అన్నారు. ఏపీలో బీజేపీ రూపంలో వైసీపీ, టీడీపీ, జనసేనలు బీజేపీ ముఖంతోనే ఉన్నయని ఎద్దేవాచేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్రం పక్షాన ఉంటాయా..? కేంద్రం పక్షాన ఉంటాయా ఆ పార్టీలు తేల్చుకోవాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు అధ్యక్షతన జరిగిన సభలో బస్సుయాత్ర రథసారధి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. లోకనాథం, సీపీఎం రాష్ట్ర నాయకులు కె.ధనలక్ష్మి పాల్గొన్నారు.

పరిపాలనపై రెండు రోజుల శిక్షణ

విశాలాంధ్ర - చల్లపల్లి : గ్రామ పంచాయతీల సాధారణ పరిపాలన, గ్రామ పంచాయతీల సొంత వనరుల అభివృద్ధి, తదితర అంశాలపై శిక్షణకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారుల బృందం బాపట్ల వెళ్లారు. రాష్ట్రంలోని 8 జిల్లాల బృందాలకు బాపట్లలోని పంచాయతీరాజ్.. గ్రామీణాభివృద్ధి శాఖ విస్తరణ శిక్షణా కేంద్రంలో రెండు రోజులపాటు శిక్షణ జరిగింది. ఈ శిక్షణకు కృష్ణాజిల్లా నుంచి ఏడుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఎంపిక చేయగా, అధికారులతో పాటు జిల్లాలో సర్పంచ్ల కేటగిరీలో ఒకరిని ఎంపిక చేయాల్సి ఉండగా అందుకు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారిని ఎంపిక చేశారు. దీంతో అధికారుల బృందంతోపాటు సర్పంచ్ కృష్ణకుమారి శిక్షణకు హాజ రయ్యారు. జిల్లా బృందంలో జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి ఎస్.నాగేశ్వర నాయక్, డీఎల్పీవోలు ఐ.జ్యోతిర్మయి, జి.సంపత్ కుమార్, ఈవోఆర్డీలు ఎస్. నవరత్నం, బి.అశోక్, పంచాయతీ సెక్రటరీ వై.సుబ్రహ్మణ్యేశ్వరరావు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారిలు కృష్ణాజిల్లా బృందంగా శిక్షణకు హాజరయ్యారు.

దళితులు గురించి మాట్లాడే అర్హత కైలేకి లేదు

విశాలాంధ్ర -పమిడిముక్కల: దళిత బిడ్డలను పొట్టన పెట్టుకున్న వైసిపి నాయకులు సామాజిక యాత్రంటూ చేయడానికి సిగ్గు లేదని దళితులు గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌కి లేదని ధ్వజమెత్తారు. శుక్రవారం ఐనపూరులో బాబుతో ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల లో ఇసుక, మట్టి దందాలు చేయడం అదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులు అరెస్ట్ లు చేసే వైసిపి పార్టీకి ప్రజలు సెండాఫ్ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కా శ్రీనివాస రావు రాజులపాటి శ్రీనివాస రావు యం వి సుబ్బయ్య కుమ్మరి రామారావు మైనేని నరేంద్ర బోలెం లక్ష్మీనారాయణ జనసేన నాయకులు సనకా కిరణ్ దూడల శ్రీనివాస రావు చీలి రమేష్ యం.నాగరాజు వీర్ల రాజారావు కొల్లి వెంకట్రామయ్య యం.అబ్బాస్ జి.సురేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పంట కాలవలో పడి వృద్ధుని మృతి

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం పెడసనగల్లు శివారు ధర్మాపురంకుచెందిన70 సంవత్సరాల వృద్ధుడు శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు పట్ట కాలవలో పడి మృతి చెందాడు. ఆ గ్రామానికి చెందిన పస్తమ్ కామేశ్వరరావు (తండ్రి వెంకన్న) తన బంధువు చనిపోయిన సందర్భంగా కాలవ వద్ద స్నానం చేస్తూ కాలుజారి పంట కాలవలో పడి మృతి చెందినట్లు అతని బంధువు సిరిగిరి నాగ నాంచారయ్య ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తునిర్వహిస్తున్నట్లు శుక్రవారం రాత్రి కూచిపూడి ఎస్సై డి సందీప్ తెలిపారు.

ఎస్సీ కమీషన్ సభ్యుడిగా రాజీనామ

జగన్ కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటన

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకు అతీతంగా మేలు జరిగే చక్కటి పరిపాలన జరుగుతుంది రానున్న ఎన్నికల్లో కుడా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుంటూన్నారని అయితే రాజకీయ దుష్టశక్తులు కలసి దుష ప్రచారం చేస్తున్నారని వాటిని తిప్పికొట్టడానికి తనకు రాజ్యాంగబద్ధమైన ఎస్సీ కమీషన్ సభ్యుడిగా ఉండటంతో దానికి రాజీనామ చేసి రాజకీయ ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నట్లు ఎస్సీ కమీషన్ సభ్యుడు కే.బసవరావు తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేవుడి పరిపాలన జరుగుతుందన్నారు. ప్రతి పక్ష పార్టీలు ఎన్ని కుతంత్రాలు కుట్రలు చేసినా వచ్చేది వైసిపి ప్రభుత్వమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవుతారని తాను ఘంటాపథంగా చేపుతా అన్నారు. తన రాజీనామ ఫాక్స్ ద్వారా సీఎంకు పంపిస్తానని అనంతరం ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు పార్టీ గెలుపుకోసం ప్రచారం చేస్తానన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై
ఎస్టీయూ నిరంతర పోరు

సభ్యత్వ నమోదులో ఇమ్మానియేలు

విశాలాంధ్ర- కంకిపాడు : రాష్ట్రంలో ఎస్టీయూ సభ్యత్వాల నమోదు ముమ్మరంగా కొనసాగుతుందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని సంఘ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పీకా ఇమ్మానియేలు అన్నారు. మండలంలోని ఈడుపుగల్లు, జగన్నాథపురం, తెన్నేరు, ఉప్పులూరు మంతెన గ్రామాల్లోని బడులలో ఉపాధ్యాయులకు సభ్యత్వం నమోదు చేసి రసీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఏ శ్రీనివాసమూర్తి, జిల్లా అధ్యక్షుడు ఎంవీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఏ విజయకుమార్, కంకిపాడు మండల అధ్యక్షుడు పీ సురేష్‌బాబు, నాయకులు పీ వెంకటేశ్వరరావు, ఏజీఎస్ మల్లేశ్వరరావు, దాస్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురజాడ డిజిటల్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

విశాలాంధ్ర -పమిడిముక్కల: నవంబరు 10: గురజాడ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన నిధులు చెల్లించకుండా తన విధులకు గైర్హాజరయ్యారు అవుతున్నాడని అతని పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ ఉయ్యూరు డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సదరు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ బి.ఉపేంద్ర వన్ టైమ్ సెంటిమెంట్ రూ.15000లు, ఈ-సర్వీస్ చార్జీలు రూ.73000లు వెరసి రూ.8 8000లు గత ఏడాదిగా ప్రభుత్వానికి జమ చేయకుండా తన విధులకు గైర్హాజరయ్యారు అవుతున్నాడని ఉయ్యూరు డివిజనల్ అధికారి (డి.ఎల్.డి.ఓ)కి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మరోక డిజిటల్ అసిస్టెంట్ నియమించాలని కలెక్టర్ పి.రాజబాబుకి వినతి పత్రం అందజేసినట్లు శ్రీనివాస గౌడ్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మండలంలోని 33/11 కెవి విద్యుత్ సరఫరా విభాగంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయన్నారు. వీటిని మరమ్మత్తు చేపట్టేందుకు శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు.

ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మీ వేడుక

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మసీదు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గ్యార్మీ వేడుకను ఘనంగా నిర్వహించారు. మసీదులో ప్రత్యేక ప్రార్ధనా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొత్తపేట జండా జెట్టు సమీపంలో ముస్లిం మసీదు కమిటీ పెద్దలు, యువత ఆధ్వర్యలో పెద్దఎత్తున విందు కార్యక్రమం నిర్వహించారు.

పాత ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువు మృతి

- సిబ్బంది నిర్లక్ష్యం - సస్పెండ్ చేయాలి
- కుటుంబానికి ఎక్స్ గ్రేషియో ప్రకటించాలి
- సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర- విజయవాడ(చిట్టినగర్): పాత గవర్నమెంట్ హాస్పటల్‌లో గత రెండు రోజుల క్రితం చల్లా గంగాభవాని కవల పిల్లలకు జన్మనివ్వగా ఇద్దరు ఆడపిల్లలు తక్కువ బరువుతో పుట్టిన కారణంగా వైద్యులు ఎన్ఐసియు బాక్సుల్లో పెట్టి వైద్యం అందిస్తుండగా రెండవ శిశువు మృతి చెందింది. డాక్టర్లు రెండవ శిశువు మృతి చెందిందని తల్లితండ్రులైన గంగాభవాని సాంబయ్యలకు తెలిపారు. ఐసీయూలోకి వచ్చి శిశువుని తల్లిదండ్రులు చూడగా శిశువు కాలికి కట్టిన ట్యాగు మగ శిశువుదని, తంబు వేసిన ఇంకు మరకలు గమనించి మా బిడ్డ కాదని అనుమానం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బంధువుల సమాచారంతో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఇతర బృందంతో పాత ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తల్లి గంగాభవాని తండ్రి సాంబయ్యలను కలిసి పరామర్శించారు. అనంతరం వైద్యాన్ని అందిస్తున్న ఐసీయూ డాక్టర్ అనిల్, డాక్టర్ సునీత, డిప్యూటీ సూపర్ డెంట్ వినయ్ లను కలసి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పాత గవర్నమెంట్ హాస్పటల్‌లో నిత్యం ఇలాంటి సంఘటనలే జరుగుతూ ఉంటాయని తెలిపారు. తల్లితండ్రులకు 12 సంవత్సరాల తర్వాత 8 నెలలుకు ట్విన్స్‌ను జన్మనివ్వగా తక్కువ బరువుతో పుట్టిన ఇద్దరూ ఆడ శిశువులకు ఆక్సిజన్ అందకపోవటంతో ఒకే బాక్సులో ఇద్దరినీ పెట్టి చికిత్స చేస్తూ ఉండగా పసిపాప మరణించిందని, ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఒకే బెడ్‌పై నలుగురు పేషంట్లను ఉంచితే ఇన్ఫెక్షన్ రాదా..? అని ప్రశ్నించారు. సిబ్బంది నిర్లక్ష్యంతో ఇతర పేషెంట్ శిశువు టాగ్ చూడకుండా ఈ శిశువుకు కట్టిన సిబ్బందిని సస్పెండ్ చేయాలని, కుటుంబానికి ఎక్స్ గ్రేషియో ప్రకటించి, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కలెక్టర్ ఢిల్లీ రావు జోక్యం చేసుకొని పాత ప్రభుత్వ ఆసుపత్రికి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బంక ఝాన్సీ లక్ష్మి, నగర నాయకురాలు కొట్టు దుర్గ, నగర యువజన కార్యదర్శి లంక గోవిందరాజులు, నగర కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, కొట్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

పట్టుమని పది నెలలు ఉంచరా?

- భవానీపురం పీఎస్‌లో ఏడాదిన్నరలోనే ముగ్గురు సీఐల మార్పు
- రాజకీయ, అంతర్గత వ్యవహారాలే కారణమా?
- తాజాగా వీఆర్‌లో ఉన్న వి.కృష్ణకు పోస్టింగ్
- ప్రస్తుత సీఐ సలామ్‌ను ట్రాఫిక్‌కు బదిలీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ఒకరు ఒకే నెల... మరొకరు పది నెలలు... ఇంకొకరు ఆరు నెలలు... ఇలా ఏడాదిన్నర వ్యవధిలోనే ముగ్గురు సీఐల బదిలీ... ఎవరూ పట్టుమని పది నెలలు పూర్తిగా పనిచేయలేదు. వచ్చిన తర్వాత పరిస్థితులు అర్థం చేసుకునేలోపే స్టేషన్ నుంచి బదిలీ అయ్యి వెళ్లి పోతున్నారు. ఇదీ విజయవాడలోని భవానీపురం పోలీస్ స్టేషన్ పరిస్థితి. రాజకీయ, అంతర్గత వ్యవహారాలే ఇందుకు కారణమని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. మరోవైపు ఒకరిద్దరు వ్యాపారులు కూడా తమ స్నేహితులైన అధికారుల కోసం పైరవీలు చేస్తుండటం వల్లే ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది.

ఏడాదిన్నరలో ఇదీ పరిస్థితి...

భవానీపురం స్టేషన్ సీఐగా 2022 ప్రారంభంలో మహేంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఆయనను నెల రోజుల వ్యవధిలోనే బదిలీ చేశారు. ఆ తర్వాత ట్రాఫిక్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఉమర్‌ను భవానీపురం సీఐగా నియమించారు. ఆయన కూడా సుమారు పది నెలల్లోనే బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ట్రాఫిక్‌లో పని చేస్తున్న సలామ్‌ను ఇక్కడ సీఐగా బదిలీ చేశారు. ఆరు నెలల కిందట విధుల్లో చేరిన సలామ్ దసరా ఉత్సవాల తర్వాత ఆరోగ్య కారణాలతో సెలవు పెట్టారు. ఆయన తిరిగి విధుల్లో చేరకుండానే ట్రాఫిక్‌కు బదిలీ చేశారు. ఇలా కేవలం ఏడాదిన్నరలోనే ముగ్గురు సీఐలను బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది.

భవానీపురం సీఐగా కృష్ణ

భవానీపురం సీఐగా వి.కృష్ణను నియమిస్తూ సీపీ కాంతిరాణా టాటా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వి.కృష్ణ వీఆర్‌లో ఉన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన సలామ్‌ను ట్రాఫిక్-1కు బదిలీ చేశారు.

రాష్ట్ర గవర్నర్‌కు డీఆర్ఎం దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ను డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్, శుక్రవారం రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలసి దీపావళీ శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ రైల్వేల తరపున దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. డిఆర్ఎం వెంట సీనియర్ డీసీఎం వావిలపల్లి రాంబాబు ఉన్నారు.

పంట నమోదు పత్రాలు అందజేత

(విశాలాంధ్ర) వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయి లోని సచివాలయం నందు 2023 ఖరీఫ్ పంటకు సంబంధించిన ఈ కర్షక్ యాప్ ద్వారా పంట నమోదు అయిన రైతులకు పంట నమోదు పత్రాలను మండల వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్ ఏడిఏ సిభవాని అందజేశారు. ఏడిఏ మాట్లాడుతూ మండలంలో 26 గ్రామాలలో 487 మందికి పంట నమోదు పత్రాలను అందజేశామని మిగిలిన రైతులు ఆ గ్రామాలలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు పత్రాలను తీసుకోవాలని తెలియజేశారు.

కొడుకు ప్రమాదవశాత్తు మృతి గుండె ఆగి తల్లి మృతి

విశాలాంధ్ర- కంచికచర్ల: కొడుకు ప్రమాదవశాత్తు మునేటిలో పడి మృతి చెందగా చేతికి అంది వచ్చిన కొడుకు మృతి చెందటాన్ని జీర్ణించు కోలేక గుండెలవిసేలా విలపించిన అతని కన్నతల్లి గుండె పోటుతో మృతి చెందిన హృదయ విదారక సంఘటన కంచికచర్ల మండలంలోని మున్నలూరు గ్రామంలో చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం ప్రకారం మున్నలూరు గ్రామానికి చెందిన కొంగర నాగరాజు (42) మునేటిలో మునిగి మృతి చెందాడు. ఏటూరు గ్రామంలో ఒక వివాహానికి హాజరయ్యేందుకు గురువారం ఉదయం ఇంటి నుండి బయలుదేరి బయటకు వెళ్లిన నాగరాజు సాయంత్రం వరకు రాకపోవడంతో సెల్ ఫోన్ పనిచేయక పోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం వెతకడం ప్రారంభించారు. మున్నలూరు వద్ద మునేరు దాటి ఏటూరు వెళ్లేందుకు దగ్గర దారి కావడంతో ఆ ప్రాంత ప్రజలు మునేరు గుండా వెళ్లడం పరిపాటి నాగరాజు కోసం వెతుకుతుండగా మునేటి ఒడ్డున అతని బైక్ కన పడింది. ఈ విషయమై అతని భార్య ముకుంద స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. శుక్రవారం ఉదయం మునేటిలో నాగరాజు మృతదేహం నీటిలో తేలియాడుతుండగా గమనించిన గ్రామస్తులు మునేటి నుండి శవాన్ని ఇంటికి తీసుకొచ్చారు. గత రెండు రోజులుగా పైనుంచి నీటి ప్రవాహం పెరగడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి పోయాడని భావిస్తున్నారు. ఒకే ఇంటిలో ఇద్దరు మృతి చెందడంతో మున్నలూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నాగరాజుకు భార్య ముకుంద, ఇద్దరు కుమార్తెలు, వృద్ధులైన తండ్రి నరసింహారావులు నాగరాజు పై ఆధారపడి జీవిస్తుండగా అర్ధాంతరంగా నాగరాజు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు దిక్కులేని వారయ్యారు. ఈ ఘటనపై విచారణ జరుగుతున్నట్లు స్థానిక ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు.

స్వర రసాంబుధిలో విహరింపచేసిన హైదరాబాద్ సోదరుల గానం

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : శ్రీ సద్గురు సంగీత సభ 30 వ వార్షికోత్సవ సంగీత మహోత్సవాలు ఘంటసాల సంగీత నృత్య కళాశాల కళావేదికపై నిర్వహిస్తున్న కార్యక్రమాలలో 7వ రోజు శుక్రవారం సాయంత్రం జరిగిన హైదరాబాద్ సోదరులుగా ప్రసిద్ధి చెందిన గాత్ర సంగీత విద్వాంసులు డి శేషాచారి, రాఘవాచారిల గాత్రయుగళ కచేరి సంగీత శ్రోతలను స్వర రస జగత్తులో విహరింపచేస్తూ సాగింది. అభోగివర్ణంతో ప్రారంభమైన వీరి సంగీత కచేరి వరుసగా హేమావతి రాగంలో హరి యువతీం, బాలహంస రాగంలో దండము పెట్టెనురా, దేవామృత వర్షిణి రాగంలో శివుడవో మాధవుడవో వంటి పలువురు వాగ్గేయకారుల వ కీర్తనలను స్వర సుధను పంచుతూ పాడి వినిపించారు. వీరికి అంతే దీటుగా వయోలిన్ తో ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసురాలు బివి దుర్గాభవాని, మృదంగంతో ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు కోటిపల్లి రమేష్ (తిరుపతి) లు సోదరుల గానానికి నిండుదనాన్ని చేకూర్చి వారి వారి అపార అనుభవాన్ని జోడిస్తూ ప్రతిభాన్వితంగా అనుకూల సహకారాన్ని అందించారు. ఉప పక్క వాయిద్యంగా ఘటంతో ఎం హరిబాబు గట్టిగా సహకరించారు. సంస్థ కార్యదర్శి సుప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు పోపూరి గౌరీనాథ్ తదితర సభ్యులు పర్యవేక్షించారు.

వృత్తిపట్ల అంకితభావం ఉండాలి

-ప్రజల మన్ననలు గెలుచుకున్న డీఎల్‌డీఓ కేవీ సుబ్బారావు
- ఎంపీపీ వేమూరి రజిని కుమారి

విశాలాంధ్ర - ఘంటసాల: వృత్తే దైవంగా భావించి పనిచేసే అధికారులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని, అలా పని రాక్షసిగా పనిచేసి ప్రజల మన్ననలు పొంది గుడివాడ డిఎల్‌డివోగా పదోన్నతి పొందటం ఎంతో అభినందనీయమని ఎంపీపీ వేమూరి రజిని కుమారితో పాటు పలువురు పలువురు వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ వేమూరి రజిని కుమారి అధ్యక్షతన డీఎల్డీవో గా పదోన్నతి పొందిన కె.వి సుబ్బారావుకు అభినందన సభ ఏర్పాటు చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా 9 సంవత్సరాల పాటు ఘంటసాల మండలంలో పనిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు అర్హత ఉన్న ప్రతి పేదవాడికి అందజేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. అధికారులను, అనధికారులను, స్వపక్షమును, విపక్షమును ఏకతాటిపై నడిపిన ఏకైక అధికార దురంధరుడు కెవి సుబ్బారావు అన్నారు. అభినందన సభ అనంతరం గజమాలతో అధికారులు, రాజకీయ నాయకులు అన్ని శాఖల అధికారులు ఘనంగా సత్కరించారు. జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్ర బాబు, మాదెం నాగరాజు, తహసీల్దార్ బి.రామానాయక్, ఎండిఓ చిన్న రాట్నాలు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మాజీ సర్పంచ్ అందే జగదీష్, ఈఓపిఆర్డి గుత్తికొండ కిషోర్, హౌసింగ్ డిఈఈ భానుజీరావు, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, ఎంఈఓలు శంకర్ రావు, మోమిన్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసీపీ నేతలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు, డ్వాక్రా సిసిలు, విఓఏలు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులకు మద్యం మీద ఉన్న ప్రేమ రాష్ట్ర ప్రజల మీద లేదు : వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): బీజేపీ నాయకులకు మద్యం మీద ఉన్నా ప్రేమ రాష్ట్ర ప్రజల మీద లేదని శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 35,37,38,41,48 డివిజన్లలో 5 సచివాలయలలో పరిదిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్నా ప్రజలకు మందులు పంపిణీ చేసి వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ గతంలో బీజేపీ వాళ్ళు మద్యం స్కీమ్ పెడతానన్నారు ఒకసారి గుర్తుచేసుకోవాలి అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి బీజేపీ ఏమి సహకరిస్తున్నారో పురంధేశ్వరి సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు రాసి ఇచ్చిన స్క్రిప్ట్ పురంధేశ్వరి చదువుతున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పురంధేశ్వరి కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి గారు,ఆయా డివిజన్ల కార్పొరేటర్లు మండేపూడి చటర్జీ, షేక్ రెహ ముతున్నిసా, ఎండి ఇర్ఫాన్, అత్తులూరి ఆదిలక్ష్మి, పెద్దబాబు, పోలిమెట్ల శరత్, తదితర కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులూ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఫైబర్ నెట్‌లో నేడు 'ఓటు' సినిమా విడుదల

-ఫైబర్ నెట్ కనెక్షన్‌లు కోటికి చేరుకోవటానికి ప్రణాళికలు సిద్ధం
-ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ గౌతమ్ రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ : ఫైబర్ నెట్ ద్వారా ఐదో సినిమాగా 'ఓటు' మూవీని శనివారం ఫస్ట్ డే ఫస్ట్ షోగా ప్రదర్శిస్తున్నట్లు ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి తెలిపారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలోని ఎన్టీఆర్ పరిపాలనా విభాగం బ్లాక్-3వ అంతస్తులో ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం 'ఓటు' చిత్ర బృందంతో కలిసి విలేకర్లతో ఆయన సినిమా విశేషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ మొదటి రోజు మొదటి ప్రదర్శనలో భాగంగా ఫైబర్ నెట్‌లో 5వ సినిమాగా "ఓటు" సినిమాను శనివారం ప్రదర్శించనున్నామని పేర్కొన్నారు. కేవలం రూ. 39 చెల్లించి ఇంటిల్లిపాది ఇంట్లో కూర్చుని సినిమాను 24 గంటల సమయంలో ఎన్నిసార్లు అయినా చూడవచ్చని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్న సినిమాలకు చేయుతనివ్వాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. 'ఓటు' సినిమాకు రవి దర్శకత్వం వహిం చగా, ప్రితిక్ శౌర్య, తన్వీ నేగీలు హీరో, హీరోయిన్లుగా పరిచయం అవుతున్నారని, సంగీతం అగస్త్య అందిం చగా డివోపీగా రాజశేఖర్ వ్యవహరిం చారని వివరిం చారు. సందేశాత్మకంగా రూపొందించిన ఇలాంటి సినిమాలను ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు.

ఇంటింటికి ఉచిత ఇంటర్ నెట్ ఇవ్వాలన్న ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా ఫైబర్ నెట్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని గౌతమ్ రెడ్డి వెల్లడించారు. ఫైబర్ నెట్ కనెక్షన్‌లు కోటికి చేరుకోవటానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రతి గ్రామం చివరి ఇంటి వరకు ఇంటర్ నెట్ ఇవ్వాలన్న లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుంటామన్నారు. ఇంటర్ నెట్ బాక్స్ ఉచితంగా అందించడమేగాక కేవలం రూ.190కే నెలరోజుల ప్లాన్ అందిస్తున్నామన్నారు. వినియోదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రముఖ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ సినిమాలను మొదటి రోజు మొదటి ప్రదర్శనగా ఫైబర్ నెట్ లో విడుదల చేసేందుకు ఇప్పటికే ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. అనివార్యకారణాల వల్ల ఆర్జీవీ నూతన సినిమా ప్రదర్శన ఆలస్యమైందన్నారు. ఫైబర్ నెట్ యాప్‌ను కూడా అతిత్వరలో అందుబాటులోకి తీసుకురానున్నామని గౌతమ్ రెడ్డి తెలిపారు.

'ఓటు' తన మొదటి సినిమా అని హీరో శౌర్య తెలిపారు. ఓటు ప్రాధాన్యతను వివరించే మంచి సందేశాత్మక సినిమా అని పేర్కొన్నారు. ఈ సినిమా ఎవ్వరికీ వ్యతిరేకం కాదన్నారు. ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇంటింటికి కుళాయి

- ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు

విశాలాంధ్ర-వీరులపాడు: ఇంటింటికి కుళాయి పథకంలో భాగంగా 25 లక్షల అంచనా వ్యయంతో పైపు లైన్ ఏర్పాటు పనులకు నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు చౌటుపల్లి గ్రామంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సుక్షితమైన తాగునీటిని అందజేయడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ పనులు నిర్వహిస్తున్నామని, ఏ పల్లెలోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంది ఎమ్మెల్యే అన్నారు. చౌటపల్లి నుండి వీరులపాడు వరకు 2.5 కి.మీల వరకు పైప్ లైన్ ఏర్పాటు పనులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దురహంకార దాడులు ఆపాలి

- ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఫ్సర్, టీడీపీ నాయకులు బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇజ్రాయిల్ దురహంకార దాడులను వెంటనే ఆపాలని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఫ్సర్, టీడీపీ నాయకులు ఎం.ఎస్ బేగ్ అన్నారు. శుక్రవారం విజయవాడ నైజాంగేట్ సమీపంలోని మసీదులోని ప్రార్దనలు అనంతరం ముస్లీం సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నైజాంగేట్ సెంటర్ నుంచి పంజా సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు.భారతదేశం జెండాతో పాటు పాలస్తీనా జెండాలు ప్రదర్శనల్లో రెపరెపలాడాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ సాగిస్తున్న జాత్యాహంకార విధానాన్ని తీవ్రంగా ఖండించారు. పాలస్తీనా పై జరుగుతున్న దాడిలో మహిళలు, పిల్లలు, వృద్ధులు చనిపోయారని, వారికి ప్రపంచమంతా సానుభూతి వ్యక్తం చేయాలన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలంటూ ఐక్యరాజ్యసమితిలో 140 దేశాలు తీర్మానం చేశాయని గుర్తు చేశారు. అయితే ఇందులో భారత్ పాల్గొనలేదనీ, ఇది అవమానకమరన్నారు. పాలస్తీనా ఉనికి లేకుండా చేసేందుకు ఇజ్రాయిల్ దాడులకు పాల్పడుతోందన్నారు. బాధితుల పక్షాన నిలబడాలనీ, వారికి అందరూ సంఘీభావంగా ఉండాలన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఇజ్రాయిల్ వ్యవహరిస్తుందన్నారు. భాతర్‌లో రాజకీయాలకతీతంగా ప్రజలు అండగా ఉండాలన్నారు. పాలస్తీనా ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో బతుకుతున్నారని అన్నారు. పాలస్తీనావాసులను నిర్మూలించి వలసవాదులు గాజాను ఆక్రమించాలని చూస్తున్నారని తెలిపారు. ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధాన్ని ఆపాలని, పాలస్తీనాలో శాంతిని నెలకోల్పాలని అన్నారు. సుమారు 75ఏళ్లుగా పాలస్తీనా రక్తంతో తడుస్తూనే ఉందన్నారు. గత 6 నెలలుగా ఇజ్రాయిల్ ప్రభుత్వం పాలస్తీనా ప్రజల ఆస్తులను, భూములను స్వాధీనం చేసుకుంటూ విధ్వంసానికి పాల్పడుతోందన్నారు. ఐక్యరాజ్య సమితి చొరవ తీసుకుని దాడులను ఆపాలని కోరారు. ఇప్పటికే వేల మంది ప్రాణాలు పోయాయని, ప్రాణ నష్టం జరగకుండా యుద్ధాన్ని నిలిపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి ఖాదర్‌బాషా, జనసేన పార్టీ నాయకులు మోబీనా, ముస్లీం సంఘాల నేతలు రెహ్మమాన్, ఖదీర్, రషీద్, ముస్లీం పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

గ్యార్మీ వేడుక

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మసీదు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గ్యార్మీ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొత్తపేట జండా జెట్టు సమీపంలో ముస్లిం మసీదు కమిటీ పెద్దలు, యువత ఆధ్వర్యలో పెద్దఎత్తున విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొని వారిని అభినందించారు.

దావా సమన్లు

IN THE COURT OF THE V - ADDL. JUNIOR CIVIL JUDGE :: VIJAYAWADA
O.S. No. 2175 of 2021

Between:
Potturi Ashok Kumar - Plaintiff
And
Surapaneni Partha - Defendant
To:
Surapaneni Partha, S/o Durga Rajeswara Rao, D. No. 1-1-41, Ramesh Nagar, Guntupalli (V), Ibrahimpatnam (M), Vijayawada, NTR Krishna, Andhra Pradesh - 521241.

పై నంబర్ దావాలో ప్రతివాదిగా ఉన్న మీకు సమన్లు నిమిత్తం పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియచేయమని శ్రీయుత గౌరవ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు **దీ. 15-11-2023వ తేదీ ఉ॥ గం॥10-30 ని॥లకు** కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల అక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

Ganipay Suneel Kumar, M.A., LL.M
Nagadeep Yeluri, LL.B
Advocates for Petitioner
C/o: O.W. Legal Associates,
HIG - 161, H.B. Colony,
Bhavanipuram, Vijayawada - 520012.
Contact: 9290880999, 8019997012.

CHANGE OF NAME

I, **MEHRAJUNNISA** (OLD NAME), **W/o. MOHAMMAD VASIVUL RAHAMAN,** R/o. D.No. 74-6/5-11, Plot No.193, Nehru Road, Near Bala Vignana School, Ayyappa Nagar, Vijayawada-520007, NTR District, A.P. have Changed my name to **MOHAMMAD MEHARAJUNNISA** (NEW NAME), Henceforth, I will be Known as **MOHAMMAD MEHARAJUNNISA**

CHANGE OF NAME

I, **MOHAMMED VASIVUL RAHAMAN** (OLD NAME), **S/o. ABDUL RAHIM,** R/o. D.No. 74-6/5-11, Plot No.193, Nehru Road, Near Bala Vignana School, Ayyappa Nagar, Vijayawada-520007, NTR District, A.P. have Changed my name to **MOHAMMAD VASIVUL RAHAMAN** (NEW NAME), Henceforth, I will be Known as **MOHAMMAD VASIVUL RAHAMAN.**

డయల్ యువర్ సీపీకి 12 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి శుక్రవారం జరిగే డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమును జిల్లా కమీషనర్ కాంతి రాణా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించినారు. ఇందు కోసం కేటాయించిన 0866-2490613 అనే నంబర్‌కు ప్రజలు తన సమస్యలను నేరుగా సీపీ దృష్టికి తీసుకువచ్చారు. వీటిలో ట్రాఫిక్, ఆసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు, స్థలం తగాదాలు గురించి బాధితులు ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా సంబంధిత ఎస్‌హెచ్‌వోలకు ఆదేశాలు జారీ చేశారు.

పండుగ సందర్భంగా ముందు జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: దీపావళి పండుగను పురస్కరించుకుని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు ప్రతి ఒక్కరూ ముందుజాగ్రత్తలు పాటించాలని మైలవరం ఏసీపీ ఎం.భరత్ సూచించారు. విస్సన్నపేటలో టపాసుల దుకాణ ఏర్పాటు ప్రాంతాన్ని శుక్రవారం ఆయన అధికారులతో కలసి పరిశీలించారు. స్థానిక ప్రధాన రహదారి పక్కన మిల్లు ప్రాంగణంలో వీటిని ఏర్పాటు చేసేందుకు దుకాణదారులు ముందు కొచ్చారని ఈ స్థలాన్ని, ప్రమాద రహితంగా తీసుకునే జాగ్రత్తలను పరిశీలించారు. ఆయనతోపాటు ఎస్ఐ జివివి సత్యనారాయణ, తహశీల్దారు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర- నందిగామ : మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న కు చెబుదాం కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్, ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, ఆర్డీవో సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కొరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. పలువురు తమ సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే అర్జీలు ఆన్లైన్ చేసి రసీదు ఇచ్చి సమస్యను కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. కంచికచర్ల మండలంలో కొత్తపేట గ్రామానికి చెందిన రైతులు తమ సమస్యను ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ద్వారా జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. కొత్తపేట గ్రామంలో 1950 నుండి శ్రీ రామా ఫీల్డ్ కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసుకొని గ్రామస్తులు 120 మంది దాదాపు 315 ఎకరాల లంక భూమి సాగు చేసుకుంటున్నారు ఇప్పుడు అదే గ్రామానికి చెందిన వారి కుటుంబాలు పెరిగాయని మరో 250 మందికి కూడా ఈ భూములు సాగు చేసుకునేటట్లు వీలు కల్పించాలని అదేవిధంగా కొత్తగా లీజు ఆర్డర్ ఇప్పించాలని ఎమ్మెల్సీ ద్వారా జాయింట్ కలెక్టర్కు రైతులు తమ సమస్యను అర్జీ ద్వారా తెలిపారు జాయింట్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తా అన్నారు.నందిగామ మండలం పెద్దవరం గ్రామ రైతులు కూడా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ద్వారా జాయింట్ కలెక్టర్ కు తమ సమస్యలు తెలిపారు ఏపీఐఐసి కంపెనీ ద్వారా నష్ట పరిహారం ఇప్పించాలని వారు కోరారు.

వీఆర్వో ఇనుపనూరి మల్లయ్య మృతి

(విశాలాంధ్ర) వత్సవాయి : మండలంలోని లింగాల గ్రామంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న ఇనుప నూరి మల్లయ్య (48) శుక్రవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో గుండెపోటుతో మరణించారు గత కొంతకాలంగా గుండె సమస్యతో బాధ పడుతున్నారని సంబంధికులు తెలిపారు రెవిన్యూ సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు మృతిని కుటుంబాన్ని స్థానిక తహసిల్దార్ వైకుంఠ రావు పరామర్శించి శాఖ పరంగా కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చేస్తామని అన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రిసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 8&9 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 &9తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

క్ర. సం.	ఎల్‌పిఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎకౌంట్ నెం.MHFLCONVIJ000005002470 1. కొండపల్లి నళిని కుమారి 2. పాగోలు వీరబాబు	28-జులై-2023	07-జులై-2023 నాటికి రూ.12,62,245/-	09-నవంబరు-2023

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: కృష్ణా జిల్లా, మైలవరం ఎస్ఆర్‌ఓ. పరిధిలు, జి కొండూరు మండలం, జి కొండూరు గ్రామ పంచాయతీ జి కొండూరు గ్రామం, ఆర్.ఎస్.నం. 214/1, దక్షిణం పక్క, ప్లాట్ నం.32లో, దగ్గరి డి.నం.12-18తో ఉన్న 764 చదరపు అడుగుల నిర్మిత ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి పైకప్పుతో నిర్మించిన భవనంతోపాటు 112 చదరపు గజాల విస్తీర్ణపు భూమి మొత్తంగా. **హద్దులు:** తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.39, ఉత్తరం: ప్లాట్ నం.32లో మిగిలిన స్థలం, దక్షిణం: ప్లాట్ నం.33

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ తేదీ: 11 నవంబరు, 2023 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

చదువుతో పాటు ఆటలూ ముఖ్యం

- చదువుతో పాటు ఆటలూ ముఖ్యం
- పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేష్ కుమార్

విశాలాంధ్ర-విజయవాడ : చదువుతో పాటు ఆటల్లో కూడా ప్రతిభ కనబరిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి మరింత ఆస్కారం ఉంటుందని, ఆటల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం పొందవచ్చని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ అన్నారు. 67వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ -1 4 బాలుర, బాలికల హ్యాండ్ బాల్, సెపక్ తక్రా అండర్-14, 17, 19 బాలికల క్రీడా పోటీలను శుక్రవారం విజయవాడలో పటమట కేబీసీ బాయ్స్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమీషనర్ సురేష్ కుమార్ ఇందులో భాగంగా 13 జిల్లాల క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించి, ప్రసంగించారు.

పాఠశాల క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగా అంతరజిల్లాల పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు యూనిఫాం, రవాణా భత్యాలు, భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని, సమగ్ర శిక్ష ద్వారా రూ. 7 కోట్లు క్రీడానిధులు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో మహిళా వ్యాయమోపాధ్యాయులకు జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీగా నియమించేందుకు 33 శాతం రిజర్వేషన్ కల్పించామని, అలానే ప్రతి పాఠశాలలో వ్యాయామోపాధ్యాయులు తమ పాఠశాలల నుంచి కనీసం ఒక్క విద్యార్థినైనా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా కృషి చేయాలన్నారు. పతకాల కంటే క్రీడల్లో పాల్గొనడం చాలా ముఖ్యం అన్నారు. క్రీడా సంస్కృతిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. రాష్ట్రంలోని వ్యాయామోపాధ్యాయులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచి క్రీడాకారులని తయారు చేసి ఒలింపిక్ క్రీడల ఔన్నత్యాన్ని ఫాస్టర్, హయ్యర్, స్ట్రాంగర్ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని, అకడమిక్ క్యాలెండర్లో కూడా ఆటలకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. అలానే, విద్యార్థులతో రాష్ట్ర స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మరో అతిథి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ టి.కల్పలత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందని, క్రీడాకారులకు ఉద్యోగావకాశాల సమయంలో స్పోర్ట్స్ కోటాలో మంచి రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటలపై ఆసక్తి చూపి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ విన్యాసాల ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎస్పీడీ డా. కె.వి.శ్రీనివాసులురెడ్డి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల డీఈవోలు సి.వి.రేణుక, తాహెరా సుల్తానా, రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి. భానుమూర్తిరాజు, మాజీ ఎమ్మెల్యే- పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యలమంచిలి రవి, డీవైఈవో, ఎంఈవో, పాఠశాల హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

కౌశల్ పోస్టర్ ఆవిష్కరణ:

ఈ సందర్భంగా ఇదే వేదికపై పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్, అతిథులు 'కౌశల్- 2023' సైన్స్ క్విజ్ పోటీ పోస్టర్ ఆవిష్కరించారు. విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో 8,9,10 తరగతుల విద్యార్థులకు 'గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రాలతో పాటు విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయుల కృషి' అంశంపై క్విజ్ పోటీ ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ ఈ నెల 12 లోపు, ప్రాథమిక స్థాయి పోటీలు డిసెంబరు 6,7,8 తేదీల్లో, జిల్లా స్థాయి పోటీ డిసెంబరు 20, రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబరు 29,30 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు ఙఙఙ.ఎజఎఖజూ.శీతీస్త్ర వెబ్ సైట్ సందర్శించాలని, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్లను కోరారు.

పాఠశాల విద్యార్థులకు 'ఈ- స్లేట్స్' పంపిణీ

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి మండల పరిషత్ యూపీ పాఠశాలలో3,4,5 తరగతులకు చెందిన 37 మంది విద్యార్థులకు శుక్రవారం పవర్ గ్రిడ్ సీనియర్ జనరల్ మేనేజర్ కె నాగమోహనరావు అత్యంత విలువైన ఇ. స్లేట్.లను పంపిణీ చేశారు. పల్లె చెంతకు ప్రపంచ విద్య చేరాలనే లక్ష్యంతో వీటిని పంపిణీ చేసినట్లు వివరించారు. అంతకు ముందుగా సూరంపల్లిలో 20 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. కరుణాకర్ రెడ్డి, సహ ఉపాధ్యాయులు, పవర్ గ్రిడ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయన కూచిపూడి లోని శ్రీసిద్ధేంద్ర యోగికూచిపూడి నాట్య కళాపీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నెమ్మాని శేష సాయి కుమార్, సంస్కృత ఉపాధ్యాయులు గుంటూరు వెంకట సత్య ప్రసాద్, గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపువెంకటేశ్వరఫణి కుమార్ తదితరులద్వారా కూచిపూడి విశిష్టతను తెలుసుకొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ



విశాలాంధ్ర - గంపలగూడెం : మండలంలోని పెనుగోలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం క్రిస్టఫర్ 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రిక, బ్రోచర్స్ మరియు పాంప్లెట్స్ శుక్రవారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మరియు గ్రంథాలయ అధికారిని శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

మొవ్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం.

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ అకౌంటింగ్. దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా కామర్స్ అధ్యాపకులు బి.శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ అకౌంటింగ్ విధానంయొక్క ప్రాధాన్యతను, అవి అనుసరిస్తున్న పద్ధతులను గూర్చి విద్యార్థులకు సవివరంగా వివరించారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కేర్ మంజుల, పొలిటికల్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ ఎం సుందరరావు, కామర్స్ అధ్యాపకులు డాక్టర్ కే వెంకటేశ్వర్లు, డాక్టర్ సిహెచ్ ఆనంద కుమార్, ఆర్ సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలి

విశాలాంధ్ర, కూచిపూడి : ఈఏడాది ఖరీఫ్ సీజన్లో ఏర్పాటుచేసినధాన్యం కొనుగోలు కేంద్రంలో గల సిబ్బంది బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ రైతులను ఏ విధంగా ఇబ్బంది పెట్టరాదని మొవ్వ మండల తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ హెచ్చరించారు. మొవ్వలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే వీఆర్వోలు,పిఏసిఎస్ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, వి.ఏ.ఏలతో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు ఇచ్చారు. ఈ ఏడాది గోనె సంచుల సరఫరా పుట్టిన సమృద్ధిగా ఉంటుందని, మూడు నాలుగు మండలాలు కలిపి గోనె సంచుల సరఫరా కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్కడ ఇన్చార్జిగా డిప్యూటీ తాసిల్దార్ని గాని రెవెన్యూ ఇన్స్పెక్టర్ కానీ నియమిస్తామని వెల్లడించారు. ఈ దశలో గోనె సంచులు అవసరాన్ని ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయాల్సిందిగా కేంద్ర సిబ్బందికి ఆయన సూచించారు. గేడ్ ఏ రకం ధాన్యం క్వింటాలురూ. 2203, 75 కిలోలు రూ.1652, 40 కిలోలురూ881లని, కామన్ రకం క్వింటాలురూ.2183, 75 కిలోలురూ.1637, 40 కిలోలురూ.873 లని వివరించారు.మొవ్వ సబ్ డివిజన్ వ్యవసాయ అధికారి సురపునేని శ్యామల అధ్యక్షత వహించి ప్రసంగించిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్, మండల వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు మండవరత్నగిరి రావు రావు, కోపరేటివ్ శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ రాజరవి గోపాల్ తదితరులు పలు సూచనలు ఇచ్చారు.

34 పంపు సెట్లను రైతులకు అందజేసిన ఎమ్మెల్యే సామినేని

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండల ప్రజా పరిషత్ నందు మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి వైస్సార్ జలకల అనే పథకం ద్వార మండలంలోని మంజూరు అయిన 34 పంప్ సెట్లలను శుక్రవారం రైతులకు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ , జడ్పీటీసీ పూట్ల నాగమణి, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఏ పి డి మనికుమార్ , ఎంపీడీఓ కె. సిద్దా రెడ్డి , తహసీల్దార్ కె, లక్ష్మి కళ్యాణి, ఉపాధిహామి సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బ్రిక్స్ కంపెనీ బాధితులకు జనసేన సంఘీభావం

విశాలాంధ్ర- కంచికచర్ల: పరిటాల గ్రీన్వే బిల్డింగ్స్ బ్రిక్స్ కంపెనీలో గత తొమ్మిది నెలలు ముందు పొలంకి హరికృష్ణ అను ఉద్యోగి ప్రమాదం శాత్తూ మరణించాడు.పరిటాల పొలంకి హరికృష్ణ కుటుంబానికి అండగా నిలబడి వారి కుటుంబానికి న్యాయం చేకూర్చిన నందిగామ జనసేన పార్టీ ఇంచార్చ్ సీనియర్ నాయకురాలు శ్రీ తంబళ్ళపల్లి రమాదేవి వారికీ ఎల్లవేళలా తోడుంటామని హామీ ఇచ్చారు. తనదంతరం అదే కంపెనీలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నందు ఎలక్ట్రికల్ ఉద్యోగిగా పనిచేస్తున్న మరొక ఉద్యోగి గుదే ఓంకార్ ఎలక్ట్రిక్ షాక్ తగిలి ప్రమాదానికి గురి కావడం చాలా బాధాకరం అని జనసేనా సీనియర్ నాయకులు శ్రీ తంబళ్లపల్లె రమాదేవి వారి కుటుంబసభ్యులును ఓదార్పు అందించారు. వారికి తగిన న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తాం అని వారికి బరోసా అందించి మేము ఉన్నాం అని ధైర్యం ఇచ్చారు.చింతల ధనలక్ష్మి తన కుమారుడి అనారోగ్యం కారణంగంగా మరణిస్తే ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ తరుపునుంచి తనకి రావలిసిన అమౌంట్ రాలేదని తమని ఎవరు పట్టించుకోవడం లేదని నందిగామ జనసేన పార్టీ ఇంచార్జ్ తంభళ్ళ పల్లి రమాదేవి దెగ్గర తమ గోడు వెళ్ళబోసుక్కన్నారు.ఈ కార్యక్రమానికి జనసేన మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొని ప్రగాఢ సానుభూతిని అందించారు.

క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య సత్తా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : క్యాట్ ఒలంపియాడ్ (2023-24) పరీక్షల్లో ప్రథమ స్థాయిలో 45 మంది తెనాలి చెంచుపేట శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటి రెండవ స్థాయి ప్రవేశ పరీక్షకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు మాధురి తెలిపారు. శుక్రవారం శ్రీచైతన్య పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి మాట్లాడుతూ మ్యాట్-20, ప్యాట్-07, చాట్-18 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచినట్లు చెప్పారు. రెండవ దశ ఫలితాల్లో కూడా ప్రతిభ సాధిస్తారన్న ఆశాభావం ఆమె వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ఏజీఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య, ఆర్ఐ అప్పాజీ, కో-ఆర్డినేటర్ గోపీ, డీన్ రవి, సీ-బ్యాచ్ ఇన్ఛార్జ్ భగత్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

ఎస్ఆర్ఎంకు రూ.1.40 కోట్ల డీఎస్టీ గ్రాంట్

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎం విశ్వ విద్యాలయానికి కేంద్రం ప్రభుత్వం పరిధిలోని సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ విభాగం నుంచి రూ.1.40 కోట్ల పరిశోధనా గ్రాంటు మంజూరయ్యాయి. యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ గ్రాంటును వినియోగించాల్సి ఉంది. కేవలం ఐదేళ్ల కిందట ప్రారంభమైన ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పరిశోధనల్లో సాధించిన పురోగతికి ఇది నిదర్శనమని వైస్ ఛాన్సలర్ మనోజ్ కుమార్ ఆరోరా అభిప్రాయపడ్డారు.

డయల్ యువర్ డీఎంకు 5 వినతులు

విశాలాంధ్ర-పొన్నూరు : ఆర్టీసీ డిపోలో శుక్రవారం జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంకు 5 వినతులు అందినట్లు డిపో మేనేజర్ అజిత కుమారి తెలిపారు. పొన్నూరు వయా చిన్న లింగాయపాలెం వట్టిచెరుకూరు మీదుగా గుంటూరు, పొన్నూరు- కాకుమానుకు, పొన్నూరు-విజయ వాడ నాన్ స్టాప్, సింధనూరు బస్సు సర్వీసులను పునరుద్ధించాలని ప్రజలు కోరినట్లు డిఎం తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సర్వీసులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర, తెనాలి : స్థానిక నెహ్రూరోడ్డులోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తారని గ్రంథాలయ శాఖవారు తెలిపారు. వారోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు వివిధ రకాల ప్రతిభా పోటీలు జరుగుతాయని చెప్పారు. ముగింపురోజున అనగా 20వ తేదీన గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, మీడియావారు ఈ కార్యక్రమానికి సహకరించాలని గ్రంథాలయశాఖ వారు విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పథకాల అవగాహన సదస్సు

విశాలాంధ్ర, తెనాలి : జి.వి.డబ్ల్యూ.వి అండ్ వి.యస్.డబ్ల్యూ.యస్. డిపా ర్టుమెంటు వారి జి.ఓ.యం. యస్.నెం.07 ప్రకారం ప్రభుత్వం వారు అమలు చేయుచున్న నగదు నేరుగా బదిలీ కాబడుచున్న 25 సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులు సంఖ్య, లబ్ధి పొందిన నగదు మొత్తం వివరములు, 4నగదు రహిత పథకాలు, 4 ప్రాధాన్యత పథక వివరాలను తెలుసుకొనుటకు సచివాలయముల వద్ద బోర్డులను ప్రదర్శించి యిందుపై ప్రజలకు అవగాహన కల్పించారు.

మనుషుల అక్రమ రవాణాను అడ్డుకోవాలి

విశాలాంధ్ర హనుమాన్ జంక్షన్ : మనుషుల అక్రమ రవాణా ను నిరోదించడం అందరి బాధ్యత : ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ ,భూపతి రావు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మరియు బాపులపాడు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా పైన అవగాహనా కార్యక్రమంను స్థానిక మండల సమాఖ్య మీటింగ్ హాల్ నందు జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ను ఉద్దేశించి భూపతి రావు మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉంది, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు మరియు లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 28200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగింది. 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని అన్నారు ప్రతి మండల సమాఖ్య సభ్యులు తమ పరిధి లోని మహిళలకు, పిల్లలకు అవగాహనా కల్పించి జాగ్రత్త గా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రజ్వల కోఆర్డినేటర్ సురేష్ కుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ శివ మరియు సీసీ విమల, కమల, అమ్మాజీ, శాంతి మండల పరిధిలోని వివిధ గ్రూప్‌ల నుండి మండల మహిళ సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు



విశాలాంధ్ర - బాపులపాడు : బాపులపాడులోని స్థానికంగా వున్నటువంటి సిద్దార్ధ విద్యాలయలో శుక్రవారము సాయంత్రము దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు, శనివరారం స్కూల్ కి సెలవు కావటం వల్ల శుక్రవారం సాయంత్రము కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయ్నురాలు శ్రీమతి వీరమాచినేని ధనలక్ష్మి తెలియచేసారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక మయన్ రంగవల్లుల తో , దీపాల కాంతుల మధ్య లక్ష్మీ దేవి పూజ కార్యక్రమం నిర్వహించారని తెలియచేసారు. ఈకార్యక్రమంలో హెచ్, యమ్ తో పాటుగా, లోయర్ సెక్షన్ ఇంఛార్జి,శ్రీదేవి, మరుయు స్కూల్ సిబ్బంది పూజలో పాల్గొని కార్యాక్రమం నిర్వహించారని తెలియచేసారు, అలాగె స్కూల్ పిల్లలు భక్తి శ్రద్ధలతో కార్యక్రమాల్ని నిర్వహించారు. విద్యని విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది సంతోసాన్ని వ్యక్తపరిచారు.

గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 అతిపెద్ద కస్టమర్ సెల్లర్ సెలబ్రేషన్‌గా మారింది!

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 మునుపటి ఏ సంవత్సరం కంటే అత్యధిక కస్టమర్ సందర్శనలు, లావాదేవీలు, కొత్త లాంచ్‌లు, ఆర్డర్‌లు, పొదుపులను చూసింది. జలంధర్, కొల్హాపూర్, మిడ్నాపూర్, విశాఖపట్నం మొదలైన టైర్ 2 అండ్ 3 పట్టణాల నుండి 80 శాతం మంది కస్టమర్‌లు షాపింగ్ చేయడంతో 99.7 శాతం పిన్ కోడ్‌ల నుండి కస్టమర్లు నెల రోజుల పాటు జరిగే వేడుకలలో షాపింగ్ చేసారు. అత్యధిక సంఖ్యలో 110 కోట్లు కస్టమర్ సందర్శనలు దీనిని మునుపెన్నడూ లేనంత పెద్దదిగా చేసాయి.మొదటి 48 గంటల్లో అత్యధిక సింగిల్ డే ప్రైమ్ సైన్-అప్‌లు స్వీకరించబడ్డాయి. పండుగ సీజన్‌లో షాపింగ్ చేసిన 65 శాతం కంటే ఎక్కువ మంది ప్రైమ్ మెంబర్‌లు టైర్ 2 అండ్ 3 నగరాలు, పట్టణాలకు చెందిన వారు. 2022 తో పోలిస్తే విక్రయాలను స్వీకరించే చిన్న, మధ్యతరహా వ్యాపారాలలో 35శాతం పైగాపెరుగుదల 2023 పండుగ సీజన్ అత్యధిక సంఖ్యలో విక్రయాలను స్వీకరించే అమ్మకందారులను చూసింది. 750 మంది అమ్మకందారులు కోట్ల విలువైన అమ్మకాలు జరిపారు, 31,000 మందికి పైగా విక్రేతలు లక్షల విలువైన అమ్మకాలు చేశారు. ఏ పండుగ కాలంలోనూ లేనంత అత్యధిక సంఖ్య.కేటగిరీలు అన్నింటిలో అగ్ర బ్రాండ్‌ల నుండి 5000 కొత్త ఉత్పత్తులు ప్రారంభించబడ్డాయి

హార్పిక్ పవర్ ప్లస్ ఇప్పుడు తమ ఉత్తమమైన వెర్షన్‌గా మారింది

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంతకు ముందు లేని ఉత్తమమైనసూత్రీకరణతో, హార్పిక్ పవర్ ప్లస్ కేవలం అయిదు నిముషాల్లో మెరిసే క్లీనింగ్ ఇస్తుంది మాలోడర్ కంట్రోల్ టెక్నాలజీతో కూడిన ఇది దుర్వాసనతో పోరాడుతుంది. టాయ్ లెట్ కు తాజా సువాసనలు కలిగిస్తుంది.వినియోగదారులలో ఆసక్తి కలిగించడానికి కాంపైన్ విడుదల చేసింది. తాజాదనంతో గొప్ప క్లీనింగ్ ను ఈ కొత్త సూత్రీకరణ నిర్ధారిస్తుంది. పవర్ ప్లస్ శ్రేణి మూడు అదనపు పరిమళాలు-స్పార్కింగ్ లెమన్, రిఫ్రెషింగ్ మెరైన్, జాయ్ ఫుల్ జాస్మిన్ లో లభిస్తోంది.

ప్రకృతి సహిత కాలుష్య రహిత దీపావళి

(విశాలాంధ్ర) పెడన: పెడన పట్టణం నందు గల సెయింట్ విన్సెంట్ పల్లోటి స్కూల్ ప్రకృతి సహిత దీపావళిని పరిష్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఈ దీపావళి పర్వదినాన బాణసంచా కాల్చడం వలన పెద్ద మొత్తంలో నష్టం చేకూరుతుంది. వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ జోజి రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రజలు సాంప్రదాయ పద్ధతులను వీడి నూతన విధానంలో హానికరమైన రసాయన పదార్థాలతో దీపావళిని జరుపుకుంటున్నారు. దీనివల్ల ప్రకృతికి ఎంతో నష్టం వాటిల్లుతోంది. అదేవిధంగా అనేక రకాల పక్షులు జంతువులు మరియు ఇతర జీవరాసులు నశించిపోతున్నాయి.. కాబట్టి మనము ఇటువంటి కాలుష్య దీపావళి స్వస్తిపలికి ప్రకృతి సహిత దీపావళికి నాంది పలికి సమాజంలో మొత్తం పౌరులుగా నిలవాలని పిలుపునిచ్చారు.. ఈ వేడుకల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు సాంప్రదాయ మరియు ప్రకృతి పరమైనటువంటి దివిటీలు తోటలు మరియు అనేక రకములైనవి తయారు చేయించిన వాటిని ప్రదర్శించి వినియోగించారు. విద్యుత్ కాంతులకు బదులుగా ప్రకృతి పరమైన ప్రమిదలతో రంగవల్లులు వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డీన్లు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అన్నదానానికి, గో సంరక్షణకు రూ.20వేల విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లో జరుగు అన్నదానం కు ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి.హరినాయక్ మేఘన దంపతులు నిత్య అన్నదాన పథకమునకు పదివేల రూపాయలు విరాళం గా అందజేశారు.అదే గ్రామానికి చెందిన పడమట వెంకటనారాయణ ఇందిరా దంపతులు గో సంరక్షణకు 10, వేల రూపాయలు కార్య నిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కలెక్టర్ కే రమేష్ నాయుడు సూచన మేరకు విరాళంగా ఇచ్చినారు వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ జెఎస్వి ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పోలంకి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు జాతీయ ఆయుర్వేద దినోత్సవం ఘనంగానిర్వహించారు.ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయుర్వేద వైద్య నిపుణులు డా!! ప్రియదర్శిని ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శెట్టిపొగు రాము పూలతో చిత్ర పటానికి అలంకరించి.ఆయుర్వేద వైద్యం గురించి తెలియజేశారు. డా!! ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆయుర్వేద వైద్యం గురించి తెలుసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఆసియా పర్వీన్, ఆయుర్వేద సిబ్బంది వెంకటేశ్వర రావు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా విలియమ్స్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండల ఇన్‌చార్జి ఎంపి డివోగా పి.జాకోబ్ విలియమ్స్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఎంపిడివోగా విధులు నిర్వహించిన దాసరి అనురాధ పదోన్నతిపై గుంటూరుకు బదిలీ కావడంతో ఇన్ చార్జి ఎంపి డివోగా ప్రస్తుతం మంగళగిరి ఎంపిడివోగా పని చేస్తున్న విలియమ్స్‌కు బాధ్యతలు అప్పగించారు. తన వంతుగా మండల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ అకౌంటింగ్ డే దినోత్సవం

విశాలాంధ్ర - బంటుమిల్లి : ఆదాయ వ్యయాలు దృష్టిలో ఉంచుకుని ముందుకు నడిస్తే ఆ యా జీవితాలు ఆనందంగా ముందుకు సాగుతాయని బంటుమిల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. జగన్మోహనరావు అన్నారు. బంటుమిల్లి డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ అకౌంటింగ్ డే వేడుకలను కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి రాలు ఆర్. హేమాలిని దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆదాయ వ్యయాలను బేరీజు వేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా వాణిజ్య శాస్త్ర బోధనలో 35 సం. పాటు విశేష సేవలందించిన అధ్యాపకులు ఆర్. రామారావును ఘనంగా సత్కరించారు. పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ అంతర్జాతీయ అకౌంటింగ్ డే తో పాటుగా ఇదే రోజు ప్రాముఖ్యం కలిగిన బ్రౌన్ జయంతి, విద్యా దినోత్సవం, అంతర్జాతీయ రోగ నిరోధక దినోత్సవంల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవజయరాజు, ఆచార్య ఆనంద్ కుమార్, డాక్టర్ సత్య రాజేష్,అధ్యాపకురాలు జ్యోత్న్న పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ లక్ష్యంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర, మచిలీపట్నం : లక్ష్యం లేని జీవితం వృధా అని పుట్టిన ప్రతి జీవికి ఓ లక్ష్యం ఉంటే దాన్ని అనుసరించి జీవితం కొనసాగిస్తారని అందువల్ల విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరచుకుని జీవించాలని ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ ఎంజీవి సీతాపతి పేర్కొన్నారు మచిలీపట్నంలోని పీఎం కేంద్రీయ విద్యాలయంలో కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ లో భాగంగా 9, 10, 11 తరగతుల విద్యార్థులకు పి ఎం పథకంలో భాగంగా శనివారం వర్క్ షాప్ నిర్వహి ంచారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారికున్న నైపుణ్యాలను, సామర్థ్యాలను, జ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని వారి లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి అన్నారు. అవి సాధించేవరకు వాటి కోసం పయనం సాగించాలని ఎప్పటికప్పుడు లక్ష్యాలను ఎంతవరకు చేరుకున్నారో పరిశీలన చేసుకోవాలన్నారు. ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బండి రామకృష్ణ ఆర్థిక చేయుత

విశాలాంధ్ర, మచిలీపట్నం : పుట్టుమూగ అయిన నిరుపేద కార్మికుడు ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న గండేపల్లి గోవిందరావుకు జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆర్థిక సహకారం నిత్యవసర సరుకులు శుక్ర వారం అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని 26 వ డివిజన్ కు చెందిన పుట్టుమూగైన వ్యక్తి గండేపల్లి గోవిందరావు చిన్ననాటి నుండి కష్టపడి జీవనం సాగిస్తున్నారని ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్నారని,ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కారణం చేత వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారం నిత్యవసర వస్తువులు అందజేశామని బండి రామకృష్ణ తెలిపారు. దాతలు స్వచ్ఛంద సంస్థలు తమ వంతు బాధితునికి సహకారం అందించాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగరఅధ్యక్షుడు గడ్డంరాజు,వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, డివిజన్ ఇన్చార్జిలు భీరం సుదర్శన్,బండికరుణాకర్,తోటరాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-వీరులపాడు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ వేదికను వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలోని శ్రీ జల్లి ఏసోబు కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం నిర్వహించారు. వీరులపాడు మండలం ఉపాధి హామీ పథకానికి సంబంధించి 2022-2023 ఆర్థిక సంవత్సరానికి గాను ఈజీఎస్ ద్వారా మొత్తం పనులు 1277 గాను ఉపాధి వేతన దారులకు, వేతనాలు రూపంలో 8 కోట్ల 66 లక్షల రూపాయల ఖర్చు చేయడం జరిగినది. మెటీరియల్ రూపంలో 16 లక్షల పదివేల 191 రూపాయి కలిపి మొత్తం 8 కోట్ల 82 లక్షల 12,946 రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా 63 పనులకు గాను వేతనాల రూపంలో 1,34,878 రూపాయలు మెటీరియల్ రూపంలో 19707949 రూపాయలతో మొత్తం 198428822 రూపాయలకు సంబంధించి మండలంలో 25/10/2023 నుండి 09/11/2023 వరకు గ్రామాలలో తనిఖీ నిర్వహించిన పిదప సామాజిక తనిఖీ వేదికను ఏర్పాటు చేశారు. ప్రజా వేదిక ప్రిసైడింగ్ అధికారిగా జే.సునీత, విజిలెన్స్ విభాగం, జిల్లా అంబుల్స్ మెన్, ఎంపీపీ కోటేరు లక్ష్మి, ఎంపీడీవో అరుంధతి దేవి, ఏపీవో జనార్ధన్, ఎస్ ఆర్ పి సింహాద్రి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సెక్రటరీలు, పేపర్ దారుల సమక్షంలో ప్రజావేదిక నిర్వహించారు.

11న జిల్లా సీనియర్ బాక్సింగ్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర -విజయవాడ స్పోర్ట్స్ : కృష్ణాజిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషుల మహిళల బాక్సింగ్ జట్లను ఈనెల 11వ తేదీన భవానిపురం లోని బాక్సింగ్ ఇన్ షాడో స్పోర్ట్స్ అండ్ ఫిట్నెస్ క్లబ్ లో నిర్వహించనున్నట్లు కృష్ణా జిల్లా బాక్సింగ్ అధ్యక్షులు యు వి రాఘవులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 13 నుంచి 15 వరకు విశాఖపట్నంలో జరగనున్న ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 11వ తేదీ ఉదయం 9 గంటలకు ఆధార్ కార్డు ఒరిజినల్, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో భవానిపురం లోని బాక్సింగ్ ఇన్ షాడో అకాడమీ లో రిపోర్ట్ చేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం అసోసియేషన్ చీఫ్ కోచ్ ఎన్ హేమంత్ రెడ్డిని(9492415566) సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్.. మరియు 33/11 కె.వి కేసరపల్లి సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. శుక్రవారం) ఉదయం 8 గంటల నుంచి 11:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు గన్నవరం మొత్తం ఏరియా. మర్లపాలెం . చిన్న అవుటపల్లి . దావాజీగూడెం. అల్లాపురం. రాజీవ్ కాలనీ. ఎస్ టి బి ఎల్ కాలనీ. దుర్గాపురం. ఎయిర్పోర్ట్ సిటీ. బీబీ గూడెం. గొల్లనపల్లి. చిక్కవరం. (కేసరపల్లి సబ్ స్టేషన్ పరిధిలో) కేసరపల్లి మొత్తం ఏరియా. ఎస్ ఎల్ వి విల్లాస్. అప్పారావుపేట. అర్జెంపూడి . బుద్ధవారం. బూతుమిల్లిపాడు. జక్కుల నెక్కలం జగనన్న కాలనీ. వియన్ పురం కాలనీ. ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు. వ్యాపార వినియోగదారులు. వ్యవసాయ వినియోగదారులు.పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు

కాంగ్రెస్ సమీక్ష సమావేశం

(విశాలాంధ్ర) పెడన : కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా పెడన నియోజకవర్గం నాయకులతో పెడన బస్టాండ్ దగ్గర పట్టణ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ అప్పారావు వైద్యశాల లో కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెడన బాధ్యులు లింగాల సుధాకర్ రావు యక్కల నాగేశ్వరావు ఆకురాతి జనార్దన్ నాగభూషణం దిలీప్ మరియు పెడన నాయకులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో జగనన్నకు చెబుదాం...

విశాలాంధ్ర-తాడికొండ: నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేకమంది అర్జీలను అందజేశారు.తాడికొండ అడ్డ రోడ్డు లోని ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పున్నమ్మ చెరువును కాపాడాలని సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, రామినేని నరసింహారావులు జెసి రాజకుమార్ కి వినతి పత్రం అందజేశారు. విద్యుత్తు రెవెన్యూ కు సంబంధించి ఎక్కువ అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జెసి రాజకుమారి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమాన్ని తీసుకుందన్నారు . దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు . అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించడం జరిగిందని, 15 రోజులలో సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు.